మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

22న మాంసం విక్రయాలు నిషేధించాలి

నిర్మల్ చైన్‌గేట్/నిర్మల్ అర్బన్, జనవరి,16 : అయోధ్య రామాలయం ప్రారంభో త్సవం సందర్భంగా జనవరి 22న నిర్మల్‌లో మాంసం విక్రయాలు నిలిపి వేయాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్, పశుపాలన విభాగ్ తర పున మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. మాంసం విక్రయాలు నిషేధించి సామ రస్య, ఆధ్యాత్మిక భావాలను పరిఢవిల్లే లా చేయడానికి పురజనులు సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.కె.ఎస్ పశుపాలన విభాగ్ అధ్యక్షుడు అయ్యన్నగారి శ్రీకాంత్, గోసేవా సభ్యు లు డా.ప్రవీణ్, తుపాకుల శ్రీనివాస్, మన్మోహన్‌రెడ్డి, అల్లాడి రవి, శ్రీహరి, శశిరాజ్ తదితరులు ఉన్నారు.

పేకాట రాయుళ్లపై కేసు

నిర్మల్ అర్బన్, జనవరి 16 : నిర్మల్ పట్టణంలోని సిద్దాపూర్ శివారు సోమ వారం సాయంత్రం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న విషయా న్ని తెలుసుకున్న ఐడీ పార్టీ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో వారి వద్ద నుంచి రూ.19,800 నగదు, 7 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని పో లీసులు కేసును నమోదు చేశారు. ఈదా డిలో పోలీసులు ఫర్వేజ్, సంతోష్, విజయ్, సురేశ్ తదితరులు ఉన్నారు.

సంచిక ఆవిష్కరణ

కుభీర్, జనవరి 16 : మండల కేంద్రం కుభీర్‌లోని చిన్న ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో అయోధ్య చరిత్రను తెలిపేందుకు గాను జాగృతి రూపొందించిన ప్రత్యేక సంచికను మం గళవారం తెలంగాణ ఉద్యమ నాయ కులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తపస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జీ.రాజే శ్వర్ మాట్లాడుతూ యావత్ ప్రపంచా నికి ఆదర్శనీయమైన శ్రీరాముని జీవితం, గుణగణాలను సమాజంలోని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలు పునిచ్చారు. సర్పంచ్ మీరా విజయ్‌కు మార్, విఠలేశ్వర ఆలయ చైర్మన్ నారా పర్శురాం, ఎన్నీల కంచ రాం, బంక బాబు, బోయిడి అభిషేక్, ప్రభాకర్ స్వా మి, వాసు, లతక్క, పుప్పాల పద్మ తది తరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

బాసర, జనవరి, 16 : బాసర సర స్వతి అమ్మవారిని మంగళవారం ప్రముఖులు దర్శించుకున్నారు. నిజా మాబాద్ మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ మంద మకరందు, దేవస్థాన రాజ పోష కులు రాయవరపు శివప్రసాద్‌లు వేరు వేరుగా కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయానికి చేరుకున్న వీరిని అధికారులు ఘనంగా స్వాగతం పలి కారు. అనంతరం అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు.

'ఉపాధి'ని వినియోగించుకోవాలి

● ఎంపీడీవో మోహన్

దిలావర్‌పూర్ జనవరి 16 : ఉపాధి హామీ పనులను కూలీలు వినియోగించుకోవాలని ఎంపీడీవో మోహన్ సూచిం చారు. మంగళవారం మండలంలోని న్యూలోలం గ్రామంలోని చెరువు పక్కన జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు వారికి సూచించిన విధంగా పనులు చేసినట్లయితే ప్రభుత్వం నిర్ణయించిన కూలీ డబ్బులు విధిగా ప్రతి కూలీ ఖాతాలో జమ అవుతుందన్నారు. కూలీలు తప్పని సరిగా పనులను వినియోగించుకోవాలని కోరారు. ఈయన వెంట ఏపీవో దివ్యరెడ్డి, ఈజీఎస్ ఫీల్డ్‌అసి స్టెంట్ గోవిందుల మహేశ్ తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: న్యూ లోలంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో మోహన్

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

భైంసాటౌన్ : పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

భైంసాటౌన్, జనవరి, 16 : అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని పెండ్‌పెల్లి శివారులోని వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లను మంగళవారం పట్టుకున్నట్లు ఆయన తెలిపా రు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. నాలుగు ట్రాక్టర్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసు కుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

● లోకేశ్వరంలో..

లోకేశ్వరం, జనవరి, 16 : మండలంలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. తదుపరి చర్యల కోసం ఎంఆ ర్‌వోకు అప్పగించామని ఎస్ఐ తెలిపారు.

రాష్ట్రస్థాయిలో జిల్లా పేరును నిలబెట్టాలి

● ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ రమణారావు

నిర్మల్ అర్బన్, జనవరి 16 : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరును నిల బెట్టాలని స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ వై.వి రమణా రావు అన్నారు. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వ ర్యంలో జనగాంలో జరుగనున్న అండర్ 14 బాలబాలికల కబడ్డీ జట్టు సోమవారం జన గామ జిల్లాకు బయల్దేరారు. అంతకు ముందు క్రీడాకారులకు నిర్వాహకులు క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని సూచించారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ప్రేమలత ఉన్నారు.

నిర్మల్ అర్బన్ : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఉచిత శిక్షణ

భైంసా, జనవరి 16: అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వ నున్నట్లు ఎమ్మెల్యే రామారావు పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో గ్రూప్-2,3,4కానిస్టేబుల్, ఎస్ఐ, టెట్, డీఎస్సీకి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

కమిటీ ఎన్నిక

దస్తురాబాద్,జనవరి 16 : మండలం లోని దేవునిగూడెం గ్రామంలో సోమ వారం యూత్ ఫార్ డెలవప్మెంట్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధక్షుడిగా గుజ్జుల శంకర్,ఉపాధ్యక్షుడిగా ఎండపెల్లి రాజు,ప్రధాన కార్యదర్శిగా రసూరి వేణు , కార్యదర్శిగా ఎండపెల్లి లక్ష్మణ్, కోశాధి కారిగా ముష్కే భూమన్న,సలహాదారు డిగా బంగారి హరీశ్‌లను ఎన్నుకున్నారు.

చెరువు కాలువను కాపాడాలని వినతి

నర్సాపూర జి జనవరి 16: మండల కేంద్రంలోని దేవుని చెరువు నుంచి ఊర చెరువు వరకు గొలుపు కట్టు కాలువను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని గ్రామ రైతులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. తన సొంత ఖర్చుతో కాలువ పూడికను తీయిస్తున్న అప్పాల రాజ గంగుబాయి అనే రైతును తన సొంత భూమి(వెంచర్) నుంచి కా లువ తీయవద్దని జీవీ భూమేశ్ రెడ్డి అడ్డు కున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. 40 సంవత్సరాల నుంచి ఉన్న కాలువను అక్రమంగా పూడ్చివేశారని, రైతుల ప్ర యోజనం కోసం కాలువను యథా విధిగా తీయించాలని రైతులు కోరారు. ఇందులో బర్కుంట నరేందర్, దత్తు రాం, డా.సాయన్న, షేర్ల నరేందర్, నవీన్, నర్సయ్య పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,16 : కుష్టు వ్యాధి నివారణకు తగిన చర్యలు చేపట్టా లని మ్యాన్ కైండ్ ఫార్మసీ సామాజిక సేవా సంస్థ ప్రతినిధి అఖిలేష్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని ప్రధాన దవాఖాన లోని కుష్టు వ్యాధి చికిత్స కేంద్రాన్ని సం స్థ ప్రతినిధులు సందర్శించారు. అనం తరం జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్‌ను కలి శారు. కుష్టు వ్యాధి నివారణకు తీసుకుం టున్న చర్యలపై వివరించారు. ఈ సంద ర్భంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు స్వయం పరిరక్షణ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లెప్రా సోసైటీ పీవో అశోక్‌కుమార్, అన్వర్, రామేశ్వర్‌రావు, డా. ఇంద్రాణి, ఫిజియో థెరపిస్టు కృష్ణారావు ఉన్నారు.

అక్షింతల పంపిణీ

భైంసా, జనవరి, 16 : పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మం గళవారం అయోధ్య రామమందిర పూ జిత అక్షింతలు విశిష్ట వ్యక్తులకు అంద జేశారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్, పుర ప్రముఖులకు, వ్యాపార వేత్తలకు అందజేశారు. ఇందులో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జుల్‌వార్ వెంకటేశ్, నగర అధ్యక్షుడు మహిపాల్, నగర కార్యదర్శి పెరుగు నవీన్, గుండాల రాజు, గంగాధర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా అయ్యప్పపడి పూజ

భైంసా: పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జనవరి, 16 : సోమవారం పట్ట ణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి, అన్నపూర్ణ అయ్యప్ప స్వామి ఆల యంలో సాయినాథ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్య ప్ప మహా పడిపూజను కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజలో ఎమ్మెల్యే రామా రావు పటేల్ పాల్గొని మాట్లాడారు. ప్రజలపై అయ్యప్ప స్వామి కృప తప్ప కుండా ఉంటుం దన్నారు. స్వామివారి పడిపూజ మహోత్స వంలో పాల్గొనడం ఎం తో సంతో షంగా ఉందన్నారు. ముథోల్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాల న్నారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. మున్సి పల్ మాజీ చైర్మన్ గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబు, గురు స్వాములు సాయినాథ్ స్వామి, కుంట శీను, సందీప్, స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా పంచవటి పంచ కల్యాణ నోము

సోన్ : పంచవటి పంచ కల్యాణంలో మంగళ సూత్రాన్ని చూపిస్తున్న వేద పండితులు

సోన్, జనవరి 16: మండలంలోని సాకెర గ్రామంలో సోమవారం శివపార్వతులు, తులసీ, లక్ష్మీనారాయణ, గోదా, లక్ష్మి నర్సిం హాస్వామిల కల్యాణ మహోత్సవం, నోము కార్యక్రమాన్ని కనుల పండువగా వేద పండి తులు మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వ హించారు. ఆర్యవైశ్య మహిళలు 600మందికి పైగా ఈ కల్యాణం, నోము మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్య క్షుడు అమెడ కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా పంచవటి పంచ కల్యాణం నోము కార్యక్రమం లోక కల్యాణార్థం చేశామ న్నారు. పెద్ద ఎత్తున ఆర్యవైశ్య భక్తులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఆలయ ప్రాంగణమంతా అమ్మ నామస్మరణతో మా ర్మోగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసా దాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ పూజారులు, మహిళా సభ్యు లు కమలేశ్వరి, అర్పణ, భార్గవి, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ సాధనకు ఐక్యంగా ముందుకెళ్దాం

నిర్మల్ టౌన్: సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

నిర్మల్ టౌన్, జనవరి 16: రైల్వేలైన్ నిర్మా ణానికి పార్టీలకతీతంగా అందరితో కలిసి ముందుకెళ్దామని అఖిలపక్ష నాయకులు తీర్మానం చేశారు. పట్టణంలోని విశ్రాంత భవ నంలో ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే నిర్మాణం కోసం మంగళవారం రాజకీ యపార్టీలు, ఉద్యమ నాయకులతో కలిసి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, జనసేన, ఉద్యోగ సంఘాల నాయకులు, పెన్షనర్లు, కుల సం ఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్-ఆ ర్మూర్ రైల్వేలైన్ నిర్మాణం కోసం 20 సంవ త్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించిన ప్పటికీ నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు తమను పిలిపిస్తే రైల్వేలైన్ నిర్మాణా నికి కృషి చేస్తామని హామీలిచ్చినా ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యం లో ఇప్పటి నుంచే రైల్వేలైన్ నిర్మాణం కోసం అన్ని పార్టీల నాయకులు, ఉద్యమ నాయకు లు, ఉద్యోగులు పోరాడాలని పిలుపునిచ్చా రు. ఇందుకోసం వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని వారు తీర్మానం చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనా థ్, కాంగ్రెస్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, సీపీఐ నాయకులు ఎస్. ఎన్. రెడ్డి, నాయకులు మనోజ్‌యాదవ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సి. లింగన్న, వెంకటస్వామి, రంజిత్, లక్ష్మణ్, మురళీ, మనోహర్‌రెడ్డి, పద్మనాభగౌడ్, విలాస్, జనా ర్దన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైల్వేలైన్ సాధన కమిటీ జిల్లా కన్వీనర్‌గా నిర్మ ల్‌కు చెందిన పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడి ఎం.సి.లింగన్నను ఎన్నుకున్నారు.

గండ్లు పుడ్చారు.. పూడిక మరిచారు

● డీ-28 కాలువలో పుడికతీసిన రాజురా గ్రామస్తులు

ఖానాపూర్ రూరల్, జనవరి 16: ఖానా పూర్ మండలంలోని రాజురా. సింగాపూర్ గ్రామాలకు వెళ్లే డీ- 28 ఆధారిత కాలువకు మంగళవారం రైతులు పూడికతీత పనులు చేపట్టారు. గత వర్షాకాలం కురిసిన భారీ వర్షా లకు డీ- 28 ఆధారిత కాలువకు పలు చోట్ల లో గండ్లు పడి పూడికను పెట్టాయి. మూడు నెలలుగా ఈ సమస్య ఉండడంతో అధికారు లు మేజర్‌గా ఉన్న గండ్లను మాత్రమే పూడ్చి కాలువలో ఉన్న పూడికను మరిచిపోయారని రైతులు ఆరోపించారు. పలుమార్లు అధికా రులు పరిశీలించి పూడిక తీయకపోవడంతో స్వయంగా పనులను తామే చేసుకుంటున్నా మని రైతులు పేర్కొన్నారు. ఈ కాలువ ద్వారా రాజురా, సింగాపూర్ బావపూర్, బావపూర్ తండాలకు పంటలకు సాగునీరు వస్తుంద న్నారు. ఈ పూడికతీత పనుల్లో ముద్ద వెంకట రమణ, ముద్ద చిన్నయ్య, పులివేణి సత్యనా రాయణ, గొంగ భూమన్న, బవడి నర్సయ్య, రాజేశ్వర్, గన్ రాజ్‌గౌడ్, మ్యాదరి చిన్నయ్య, దుర్గం రాజన్న, గోగు శంకర్, గోగు పెద్ద శం కర్, పడిగల రవి, గొంగ ప్రవీన్, గుమ్ముల గం గన్న, పెద్ద గంగన్నలతో పాటు సుమారు వం ద మంది వరకు రైతులు పనులు చేశారు. ఐ దు రోజులుగా పనులు చేస్తున్నట్లు తెలిపారు.

డీ-28 కాలువ పూడికను తీస్తున్న రాజురా గ్రామస్తులు

250 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

భైంసాటౌన్, జనవరి, 16 : మండలంలోని దేగాంవద్ద ఐచర్ వాహనంలో (ఎంహెచ్ 26 బీ ఈ 7337)అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు దేగాం వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా 250 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నిజామాబాద్ నుంచి భైం సా కు తరలిస్తుండగా పట్టుకున్నారు. పట్టుకున్న బి య్యాన్ని డీటీకి అందజేశారు. నిందితుడు షేక్ మోయిజ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

● వినాయక్‌నగర్‌లో

భైంసా, జనవరి, 16: పట్టణంలోని వినాయక్ నగర్‌లో 26 సంచుల రేషన్ బియ్యాన్ని సోమ వారం పోలీసులు పట్టుకున్నారు. బి య్యాన్ని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు అప్పజెప్పడంతో వారు రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మొత్తం 13 క్వింటాళ్ల బియ్యాన్ని స్వా ధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

భైంసాటౌన్: పోలీసులు స్వాధీనం చేసుకున్న ఐచర్ వాహనం

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

● ముగిసిన క్రీడా పోటీలు

● గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం

కుంటాల, జనవరి, 16 : యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎస్ఐ మునిగెల హన్మం డ్లు అన్నారు. సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా లింబా(కే), అందకూర్ గ్రామాల్లో దాతలు సత్యనారాయణ శ్రీనివాస్ వారి తండ్రుల జ్ఞాపకార్థం, గడ్డం దురపతయ్య మేర లక్ష్మణ్‌ల జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల ము గింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతు లను అందజేశారు. సర్పంచ్‌లు ఆనంద్‌రావు పటేల్, దాసరి కిష న్, ఎంపీటీసీ మధు, ఎంపీ టీసీ సునంద సత్యం గిరీశ్, ఉపాధ్యాయులు దత్తురాం పటే ల్, బాజిరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సిందే ఆనంద్, మేల సాయిలు, తిరుపతి రెడ్డి, సాగి మల్లేశ్, దాతలు సత్యనారాయణ, శ్రీనివాస్ , ఎల్‌పీఎల్ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ అశోక్ రెడ్డి, మేనెజ్‌మెంట్ సభ్యులు దత్తు, రా జు, సాయి, గణేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

● సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, జనవరి 16 : క్రీడలతో మాన సికోల్లాసం కలుగుతుందని ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జామ్‌లో క్రికెట్ పోటీ లను ప్రారంభించి మాట్లాడారు. ఉపసర్పంచ్ కరిపె విలాస్, వార్డుసభ్యుడు తిరుమలచారి, నాయకులు మహేందర్, గంగాణి దేవన్న, ప్రవీ ణ్‌గౌడ్, రాము, దత్తు, రవీన్ పాల్గొన్నారు.

● కుభీర్‌లో..

కుభీర్, జనవరి 16 : మండలంలోని డోర్న(రాంనాయక్ తండా)లో సంక్రాంతిని పురస్కరిం చుకుని చౌహాన్ పరివారం ఆధ్వర్యంలో నిర్వ హించిన కుస్తీ పోటీల్లో గెలిచిన వారికి బహుమ తులను ప్రదానం చేశారు. జడ్పీటీసీ అల్కాతాయి చౌహాన్, బీఆర్ఎస్ నాయకులు సంజయ్ చౌహా న్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్ పాల్గొన్నారు.

● లోకేశ్వరంలో..

లోకేశ్వరం, జనవరి, 16 : అబ్దుల్లాపూర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ ర మణారెడ్డి, ఎంపీటీసీ ఇందిరాగంగాధర్ సహకా రంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలో విజేతగా నిలిచిన మోక్ష గణపతి టీంకు రూ.5 వేలు, రన్నరఫ్‌గా నిలిచిన అ య్యప్ప టీంకు రూ. 2 వేలు అందజేశారు.

● కడెంలో..

కడెం, జనవరి 16: మండలంలోని సారంగ పూర్‌లో టీఆర్ఎస్వీ పశ్చిమ జిల్లా మాజీ అధ్య క్షుడు కొప్పుల నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గోసంపల్లి జట్టు విజయం సాధిం చింది. విజేతతో పాటు, రన్నర్‌గా నిలిచిన జట్టు కు సైతం నగదుతో పాటు, బహుమతులు అంద జేశారు. నిర్వాహకుడు కొప్పుల నరేశ్ , సారం గపూ ర్ సర్పంచ్ మేకల రాజరెడ్డి, ఉపసర్పంచ్ కోల లావణ్యనరేశ్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, నాయకులు నాగరాజు, రాజు, చిన్ను, శ్రీనివాస్, భూమేశ్, నవీన్, రాజ్‌కుమార్ ఉన్నారు.

కుంటాల: లింబా (కే)లో విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న దాతలు

పుస్తక రూపంలో ఉద్యమకారుల చరిత్ర

కుభీర్, జనవరి 16 : స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ సమయం లో పాల్గొన్న ఉద్యమ కారుల వివరాలను, వారు నిర్వహించిన నిరసనలు, ఆందోళనలు, దీక్షలు, జైలుకు వెళ్లిన వివరాలను తెలుసుకుని గ్రంథ రూపకాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు రచయితలు జాదవ్ పుండలిక్‌రావు, సామ జనార్దన్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమ వారం మండలకేంద్రం కుభీర్‌లో ఉద్యమకారులతో జరిపిన సమావేశంలో వారు మాట్లా డుతూ ముథోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి ఉద్యమకారుల వివ రాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

స్థానికులకే ఎంపీ టికెటు కేటాయించాలి

భైంసా, జనవరి, 16: ముథోల్ నియోజకవర్గ అభ్యర్థులకే అన్ని పార్టీలు ఎంపీ స్థానం కోసం టికెట్లు కేటాయించాలని ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డా. ముష్కం రామకృష్ణగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ ఉద్యమ ఫోరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని డాక్టర్స్ అసోసియేషన్ భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి టికెట్‌లు ఇవ్వడానికి వీలుకా కపోతే సమస్యలు తీరుస్తానని ఎన్నికలకు ముందే ప్రమాణం చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమా వేశంలో తెలంగాణ ఉద్యమ నాయకులు చాకేటి లస్మన్న, జాదవ్ పుండలిక్‌రావు పటేల్, రోళ్ల రమేశ్, పండిత్‌రావు, జనార్దన్ రెడ్డి, భీంరావు డొంగ్రే, తదితరులు ఉన్నారు.

అయోధ్య నుంచి పాదుకలతో పాదయాత్ర

నిర్మల్ అర్బన్, జనవరి 16 : అయోధ్య రామమందిర నిర్మాణంలో భాగంగా హైదరా బాద్‌లోని చిలుకూరి బాలాజీ హనుమాన్ గురుస్వామి సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఇటీ వల అయోధ్యను దర్శించుకొని రాముని పాదుకలతో పాదయాత్ర చేపట్టారు.7న అయోధ్య నుంచి పాదుకలతో పాదయాత్రగా బయల్దేరిన స్వామిజీ మంగళవారం నిర్మల్‌కు చేరుకు న్నారు. పట్టణ ప్రజలు వీరికి స్వాగతం పలికి పాదుకలను దర్శించుకున్నారు.

జాగృతి ప్రత్యేక సంచిక విడుదల

కుంటాల, జనవరి, 16 : అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా గత 76 సంవత్సరాలుగా వెలువడుతున్న జాతీయవాద వార పత్రిక జాగృతి ప్రత్యేక సంచి కను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార ప్రముఖ్ వంగల సుధాకర్, జిల్లా గో సేవా ప్రముఖ్ కొత్తకాపు నారాయణ, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు గణపతి, వెంకటేశ్, నర్సయ్య, పోశెట్టి పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

కుభీర్ జనవరి, 16: గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీసంత్ సేవాలాల్ జయంతి 15 ఫిబ్రవరి సెలవుదినంగా ప్రకటించడంతో పాటు అధికారికంగా జరపాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు మండల గిరిజన నాయకులు మంగళవారం విన తిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో అధికంగా గిరిజనులు ఉండడంతో వారి మనో భావాలు దెబ్బతినకుండా ఉండేందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఈవిషయమై విన్న విస్తానని చెప్పారని నాయకులు తెలిపారు. పండిత్ జాదవ్, రాథోడ్ అర్జున్ ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Pvt. Ltd. Nirmal agreed to accord loan to Smt. Thota Lavanya. W/o Thota Chandrashekhar, R/o H.No. 2-5-53, Besthawarpet-Nirmal. Mandal and Dist: Nirmal by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections are raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this Notice.

SCHEDULE PROPERTY

The open plot No. 71. lies in Survey. Nos. 119/^A and 119/^B, its admeasuring area: 40' x 50 = 2000.00 Sq.fts, equal to 222.22 Sq.yds equal to 185.80 Sq.mtrs, situated at Kondapur village, Mandal and District Nirmal, within the limits of Registration- Sub. Dist. Nirmal and Registration Dist. Adilabad. (Subject matter to the Regd. Sale Deed Doc. No. 7100/2022, dated 13.10.2022) As bounded by (As per Sale Deed)
NORTH: Plot No. 72. SOUTH: Plot No. 71/1, EAST: Open place of Thota Lavanya. WEST: 25' wide Road.

Sd/- Dr. S. LINGAIAH, ADVOCATE
H. No. 1-3-124/44. Gollapet Street,
Nirmal town and District.CELL: 9912604136

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Pvt. Ltd. Nirmal agreed to accord loan to Smt. Peesara Laxmi, w/o Srinivas Goud, R/o H.No 2-78, village Kondapur. Post Yellapally, Mandal and Dist: Nirmal by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections are raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property.Hence this Notice.

SCHEDULE PROPERTY

The open plot Nos. 68, 69.69/1 & 70, lies in Survey. Nos. 32/1/^B, 32/1/^C. 32/3. 33/^A/1, 33/^B/1,33/^B/1,33/^B/2, 1414/^A/1 ,1414/2 & 1414/3, its admeasuring total area: 5720.01 Sq.fts, equal to 635.55 Sq.yds equal to 531.38 Sq.mtrs, situated at Chityal village, Mandal Rural and District Nirmal, within the limits of Registration- Sub. Dist. Nirmal and Registration Dist. Adilabad. (Subject matter to the Regd. Sale Deed Doc. No. 7831/2021, dated 28.10.2021) As bounded by (As per Sale Deed)NORTH: 25 wide Road, SOUTH: Survey Nos. 29. 30 & 1414,